# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 27 అక్టోబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్:



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్ను పొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్ను పొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్ను అందుబాటులోకి తీసుకురానున్నారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

## బెటాలియన్ పోలీసుల ఆందోళనపై డీజీపీ సీరియస్..!



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో బెటాలియన్ పోలీసుల కుటుంబాలు గత కొద్ది రోజుల నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయం పై డీజీపీ జితెందర్ స్పందించారు. క్రమశిక్షణ కూడిన ఫోర్స్ లో ఉంటూ ఆందోలనలు చేయడం సరికాదు అన్నారు. ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. ఈ నిరసన కార్యక్రమాలలో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. నేపథ్యంలో డీజీపీపీ జితెందర్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదని కాస్త సీరియస్ అయ్యారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందన్నారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరిత్యా చర్యలుంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్ మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

## నిజమని ప్రమాణం చేయగలరా?

### మీడియా ముందు వైఎస్ షర్మిల కన్నీరు



ప్రజా గొంతుక డెస్క్ వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సుబ్బారెడ్డి వ్యాఖ్యపై స్పందించారు. "నా బిడ్డలు కూడా మీ ముందే పెరిగారు.. వారికి అన్యాయం చేయాలని ఎలా అనిపించింది. అన్ని విషయాలు తెలిసి కూడా బాబాయి ఎందుకిలా మాట్లాడుతున్నారు" అని కన్నీటిపర్యంతమయ్యారు.జగన్ పదవులు ఇస్తే సుబ్బారెడ్డి అనుభవిస్తున్నారు.. ఆయన అలా మాట్లాడకపోతే ఇంకెలా మాట్లాడుతారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు ఆర్థికంగా లాభపడ్డారు. సుబ్బారెడ్డే కాదు.. సాయిరెడ్డి కూడా అలాగే మాట్లాడొచ్చు. ఎందుకంటే ఆయన కూడా వాళ్ల టీమ్లోనే ఉన్నారు. జగన్ పక్కన వాళ్లు ఉన్నారని తెలిసి కూడా నిన్న రాసిన లేఖలో వాళ్ల పేర్లు ప్రస్తావించాను. నేను చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలను. సుబ్బారెడ్డి చెబుతున్నది కూడా నిజమని ఆయన ప్రమాణం చేయగలరా? నలుగురు మనవళ్లకు ఆస్తిలో సమాన వాటా అని రాజశేఖర్రెడ్డి బ్రతికుండగానే చెప్పారు. ఇది నిజం.. నా బిడ్డలమీద ప్రమాణం చేసి చెబుతున్నా. ఇది నిజం కాదని.. సుబ్బారెడ్డి, జగన్ ఇద్దరూ వారి బిడ్డలపై ప్రమాణం చేసి చెప్పగలరా? నాకు రావాల్సిన ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఏవో చెబితే ఎలా? నా మేలు కోరతానని వైఎస్కు జగన్ మాట ఇచ్చారు. సాక్షిలో, భారతి సిమెంట్స్లో మావని జగన్ ఎలా చెబుతారువాటాలుకంపెనీలకు భారతి, జగతి అని వాళ్ల పేర్లు పెట్టుకున్నారట. ఆరోజు ఆ పేర్లు పెట్టుకోగలిగారంటే కారణం.. రాజశేఖర్రెడ్డి అనుమతిచ్చారు, నేను అడ్డు చెప్పలేదు కాబట్టే. పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు మొత్తం వారివే అనే రూల్ ఏమైనా ఉందా? ఆస్తులు మొత్తం జగన్వే కాబట్టి ఆయన జైలుకు వెళ్లారని సుబ్బారెడ్డి చెబుతున్నారు. భారతి పేరు మీద ఆస్తులు ఉంటే ఆమె ఎందుకు జైలుకు వెళ్లలేదు? ఎవరైనా గిఫ్ట్ ఇస్తే ఎంవోయూ రాసుకుంటారా? మీరు ఎంవోయూ రాశారంటేనే ఇవ్వాల్సిన బాధ్యత ఉందని అర్థం. దీనికి సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలి. కన్నతల్లిపై కేసు వేసిన వ్యక్తి ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా? ఇలాంటి గొడవలు అందరి ఇళ్లలో ఉండేవే అని అని సునాయాసంగా మాట్లాడుతున్నారు. మీకు మానవత్వం లేదా? ఎవరో మాట్లాడితే బాధపడేదాన్ని కాదు.. సుబ్బారెడ్డి బాబాయి మాట్లాడే వరకు చాలా బాధపడ్డా. కళ్లలో నీళ్లు తిరిగాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## రేవంత్ కంటే

### చంద్రబాబు చాలా బెటర్!



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పోలుస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ. వికలాంగుల (దివ్యాంగుల) సమస్యలపై ఆయన మాట్లాడారు. చేయూత పింఛన్‌దారులుందరినీ వికలాంగుల పోరాట సమితి ఏకీకృతం చేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.రేవంత్ కంటే చంద్రబాబు చాలా నయమని ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు. తెలంగాణలో వచ్చే నెల మొదటి వారంలో గడిచిన 10 నెలల బకాయిలతోపాటు నవంబర్ పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. నవంబర్ 1 నుంచి 16 వరకు ప్రతిరోజూ రెండు జిల్లాల్లో చేయూత పింఛన్ లబ్ధిదారులకు చైతన్య సభల నిర్వహిస్తామని మందకృష్ణ తెలిపారు.అయినా రేవంత్ ప్రభుత్వం దిగిరాకపోతే నవంబర్ 26న చలో హైదరాబాద్ కు పిలుపునిస్తామని మందకృష్ణ మాదిగ తెలిపారు. వికలాంగుల మహా గర్జన పేరిట వేలాది మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెసేతర అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తామని తెలిపారు.

## పోటీ కొత్తేమో గానీ.. పోరాటం కొత్తేమీ కాదు..


ప్రజా గొంతుక డెస్క్ ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి అరంగేట్రం చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీవయనాడ్ ఉప ఎన్నిక




పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఈ లోక్సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈనేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. ఎన్నికల్లో పోటీ కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదని అన్నారు."కొన్ని నెలల క్రితం నేను, మా సోదరుడు రాహుల్తో కలిసి మండక్కై, చూరాల్మల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన బీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వం కోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటి వారి కోసం మీరు పడిన ఆరాటం.. మానవత్వానికి నిలువెత్తుపడిన ఆరాటం.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్య సాహసాలే.. ఈరోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరఫున పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా""నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనా కురిపిస్తారని ఆశిస్తున్నా. చట్టసభలో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావొచ్చు. కానీ, ప్రజల తరఫున గళం వినిపించేందుకు చేసే పోరాటం మాత్రం కొత్త కాదు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా" అని ప్రియాంకా గాంధీ రాసుకొచ్చారు.

## కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి.

ప్రజా గొంతుక డెస్క్ ఆపదలోని కార్యకర్తలను ఏ విధంగా ఆదుకుంటామో చేసి చూపిస్తామని టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు



స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం పునః ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో భాగంగా పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ 100 తీసుకుని సీఎం చేతుల మీదుగా మొదటి సభ్యత్వాన్ని నమోదు చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలని ఈ సందర్భంగా చంద్రబాబు టీడీపీ శ్రేణులను సూచించారు. కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి..పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందల, వేల మంది కార్యకర్తల కృషి ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టీడీపీ పార్టీ సేవలు అందిస్తోందన్నారు. పార్టీ కోసం అనేక మంది కార్యకర్తలు, నేతలు వివిధ స్థాయిల్లో కష్టపడి పని చేశారని ఆయన తెలిపారు. పార్టీ కోసం పోరాడి అనేక కేసులు పెట్టించుకున్నారని, జైలుకు వెళ్లారని, ఆస్తులు పోగొట్టుకున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కార్యకర్తలకు కచ్చితంగా టీడీపీ పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన పలువురు కార్యకర్తలతో ఆయన వీడియో కాల్ లో మాట్లాడారు. గతంలో బీమా రాని 73 మందికి రూ.2లక్షల చొప్పున చంద్రబాబు అందించారు.టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రబాబు తీసుకున్నారు. అదే విధంగా సభ్యత్వం తీసుకున్న వారికి ?2 లక్షల నుంచి ?5 లక్షల వరకూ ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూ.లక్ష కడితే పార్టీలో శాశ్వత సభ్యత్వం లభిస్తుంది. ప్రమాదవశాత్తూ చనిపోతే మట్టి ఖర్చుల కింద ?10 వేలు తక్షణసాయం అందజేస్తారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం ఆర్థికసాయం అందిస్తారని తెలిపారు.

కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూ.లక్ష కట్టి మంత్రి భరత్ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదులో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచేలా కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సభ్యత్వం తీసుకున్న వారికి అనేక ప్రయోజనాలు ఉంటాయని, ఆపద సమయంలో పార్టీ అండగా నిలబడుతుందని ఆయన హామీ ఇచ్చారు.

ప్రజా గొంతుక
ఆదివారం 27 అక్టోబర్ 2024

# మానవత్వం చాటుకున్న కొంపల్లి వాస్తవ్యులు విజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: అక్టోబర్: 26



నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి వాస్తవ్యులు.. చి" పాతనబోయిన "విజయ్ కుమార్" పుట్టిన రోజు 25బీ 10: 2024 రోజున సందర్భంగా.. హాలియా అంగడి బజార్ నిర్మల స్కూల్ దగ్గర. రైతు వేదిక ప్రక్కన గల.అక్షర కిరణం" స్వచ్ఛంధ సేవా సొసైటి" నిర్వహిస్తూన్న మానసిక వికలాంగుల ఆనంద నిలయం. లోని పిల్లల మధ్య కేక్ కట్ చేసి.. అనంతరం "అన్నదానం" చేశారు.. ఈ కార్యక్రమంలో. . మేనమామ బత్తుల ప్రసాద్.దంపతులు.. అలాగే తల్లి "సౌభాగ్య" పాల్గొన్నారు.

# ఆదివాసి బిడ్డలకు ప్రభుత్వ బడిని అందుబాటులో ఉంచాలి


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని క్రాంతి పురం రాజయ్య నగర్ గ్రామాలను మూల ఆదివాసీకి గిరిజన సంఘం నాయకత్వం సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రేగ ఆంధ్రయ్య మాట్లాడుతూ ఈ గ్రామాల ఆదివాసులు గత 30 సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటున్నారని అయినప్పటికీ ప్రభుత్వం వీరుపై చిన్నచూపు చూపుతోందని విమర్శించారు ఈ రెండు గ్రామాలు సుబ్బంపేట పరిధిలో ఉన్నాయని అన్నారు ప్రాథమిక పాఠశాల నడిపేందుకు అర్హత కలిగిన విద్యార్థులు సంఖ్య ఈ రెండు గ్రామాల పరిధిలో ఉన్నారని అన్నారు అయినప్పటికీ ప్రభుత్వం అధికారులు ఈ గ్రామాల పరిధిలో ప్రాథమిక పాఠశాలను నిర్మించకపోవడం దుర్మార్గమని అన్నారు. దానివల్ల రెండు కిలోమీటర్ల అటవీ ప్రాంతాన్ని దాటుకొని విద్యార్థులు ఇతర పంచాయతీలో ఉన్న బడికి వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందనీ పేర్కొన్నారు. చదివించాలని కోరిక ఆశ ఉన్నప్పటికీ బడికి వచ్చి పోయే సందర్భంలో అటవీ ప్రాంతాల్లో రహదారి మధ్యలో పిల్లలకి ఏదైనా ప్రమాదం జరుగుతుందేమో అనే ఆలోచనతోటి తల్లిదండ్రులు విద్యార్థులను బడికి పంపించడం లేదని వాపోయారు. ఇది కేవలం ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యమేనని అన్నారు. కాబట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రుల భయాందోళనలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. తక్షణమే ఈ రెండు గ్రామాల పరిధిలో ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని ఆదివాసి బిడ్డలకు చదువును చేరువ చేయాలని అన్నారు ఆ విధంగా అధికారులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఈ రెండు గ్రామాల ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# డాక్టర్ తెల్లం చేతుల మీదుగాసిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం పట్టణంకి చెందిన వారు ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత వారికి అందజేసారు.దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామానికి చెందిన జయమ్మ కు 60000 వేల రూపాయల చెక్కను అందజేసినందుకు వారి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్రా రాము ముర్రా%శీ% వీరభద్రం శ్రీనివాస హుస్సేన్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐ ఎన్ టి యు సి(70)వఆవిర్భావ,దినోత్సవం...

డివిజన్ సెక్రెటరీ అశోక్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



తెలంగాణరాష్ట్రవిద్యుత్,ఉద్యోగులసంఘం(327) అనుబంధ సంస్థ అయిన ఐ ఎన్ టి యు సి (70) వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలను యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికికంపెనీ నాయకుడు డి ప్రసాద్ (ఢిల్లీ) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం,సూపరిండెంట్ఆఫ్ఇంజనీర్(ఎస్,ఈ)వారికార్యాలయంఆవరణలోడి.ప్రసాద్,చేతులమీదుగాయూనియన్ జెండాను ఎగరవేసి (70) సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడంజరిగింది. ఈ సందర్భంగా డివిజన్ సెక్రెటరీఅశోక్,మాట్లాడుతూ (70) సంవత్సరాల నుండికార్మికులశ్రేయస్సుకోసం,పాటుపడుతూ కార్మిక లోకానికి అండగా నిలుస్తున్న యూనియన్ అని ఈ సందర్భంగా డివిజన్ సెక్రెటరీఅశోక్,కొనియాడారు.అదేవిధంగా (70) సంవత్సరాల నుండి యూనియన్ పెద్దలు ఐ ఎన్ టిసిఆల్ఇండియాప్రెసిడెంట్,గాడాక్టర్.సంజీవరెడ్డిఅధ్యక్షులుగాకొనసాగడంనిజంగాగర్వించదగ్గవిషయమనిడివిజన్,సెక్రెటరీఅశోక్,ఈసందర్భంగాకొనియాడారు.ఈ కార్యక్రమంలో డి.ఉదయ్ కిరణ్ (జిల్లా అధ్యక్షుడు)భాస్కర్,వెంకట్రాములు,మురళి,నగేష్, నాగరాజు, పరమేశు, రహీం,రాజశేఖర్ తదితరులుపాల్గొన్నారు

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న పోలీసు శాఖ ఉద్యోగి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్...

జన్మదినం సందర్భంగా 25వ సారి రక్తదానం....



ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు... ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్ 26.24. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీ చెందిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పోలీస్ శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అందజేస్తూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని తన జన్మదినాన్ని పురస్కరించుకొని 25వసారి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ పోలీసు శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా, దేశంలో అత్యున్నత విద్య అయినా జంతు శాస్త్రంలో డాక్టరేట్ ను సాధించడమే కాకుండా,మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని గతంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం పరమల్ల గ్రామంలో రక్తదాన శిబిరాలను నిర్వహించి 149 మెట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని,రక్తదాన సేవా కార్యక్రమాలతో పోలీసు శాఖలో ఆదర్శంగా నిలవడం అభినందనీయమని రక్తదాత డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మీటర్లను వెంటనే ఫిట్ చేయాలని కరెంటు ఏ ఈ కి వినతిపత్రం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు

ప్రజా గొంతుక డివిజన్ ప్రతినిధి సి రం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




కార్యక్రమాన్ని ఉద్దేశించి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్ల భాస్కర్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి మూడేళ్లు కావస్తున్న ఇప్పటివరకు కూడా కరెంటు మీటర్లు లేక మరియు రోడ్లు మరియు మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కావున డబల్ బెడ్ రూమ్ సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మీటర్లను వాటర్ సప్లై ను సిసి రోడ్లను వెంటనే నిర్మించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు అవ్వారి శేఖర్, రమేష్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# బీసీఆత్మీయసమ్మేళన జయప్రదంచేయండి

ప్రజా గొంతుక డివిజన్ ప్రతినిధి సి రం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు




దేవరకొండ పట్టణంలో డిండి రోడ్డు వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఈనెల 28 సోమవారం నాడు బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాము. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య , స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విచ్చేయుచున్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం బీసీల ఆత్మగౌరవమైన స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు,చట్టసభలో రిజర్వేషన్లు, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు, జీవో నెంబర్ 29 పై చర్చ జరుగుతుంది. కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీలందరూ ఉదయం 10 గంటలకు హాజరై విజయవంతం తెలిపారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి వివిధ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు, మహిళ, యువజన, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.


# ఈ నెల 28న స్థానిక సంస్థల వారిగా రిజర్వేషన్ల కల్పనపై బహిరంగ విచారణ

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, అక్టోబర్, 26 2024 :



రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించవలసిన, అవసరమైన రిజర్వేషన్లు పేర్కొనే విషయంలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. కులాలకు 50 శాతం రిజర్వేషన్ మించకుండా తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులములు, వెనుకబడిన తరగతుల కుల సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఆసక్తి గల అభ్యర్థుల నుండి, పార్టీల నుండి సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను స్వీకరించడం కొరకు ఈ నెల 28న ఉదయం 10గ ల నుండి సాయంత్రం 4 గం ల వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విచారణకు ఉమ్మడి జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, మున్సిపల్ చైర్మన్, ప్రజాప్రతినిధులతో పాటు జిల్లాలోని బి.సి. సంఘ నాయకులు, ప్రతినిధులు, బి.సి కులస్తులు, ఎస్.సి., ఎస్.టి., మైనార్టీ నాయకులు హాజరై తమ సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను 20 రూపాయల విలువ గల నాన్-జుడిషియల్ బాండ్ పేపర్పై ప్రమాణ పత్రమును ప్రభుత్వ నోటరీ అడ్వకేట్ సంతకముతో తమ ఆక్షేపణలను 6 ప్రతులను జత చేసి సమర్పించాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్



ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన కొండకల్లా జంగయ్య ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించిన విషాదకర విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, జంగయ్య కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ జంగయ్య కుటుంబానికి 4000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం చేసిన లక్ష్మీనారాయణ గౌడ్‌కు మరియు గ్రామ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రథమ వర్ధంతికి హాజరై కొత్త కళ్యాణ్ రావు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 27:-



చిన్నంబావి మండలం పెద్దమార్ గ్రామానికి చెందిన హనుమంత రావు. తమ్ముడు రామారావు. భార్య శోభారాణి. ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి చిన్నంబావి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్. హాజరై శోభ రాణి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ తో పాటు సింగిల్ విండో వైస్ చైర్మన్ సాగర్ రావు. చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలను పూజించాలి



బొడ్రాయి పండగ ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద్ రావు
చిన్న అంతారం గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండుగ ఉత్సవాలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చిన్న అంతారం గ్రామంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న బొడ్రాయి పండగ కార్యక్రమానికి అంతారం గ్రామస్తుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు.వారిని మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్ మరియు గ్రామస్తులు ఘనంగా శాలువతో సన్మానించినారు.వీరితోపాటు పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్,మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్,మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, ప్రభు నాయక్,లింగంపల్లి కృష్ణయ్య, అంతారం గ్రామ బిజెపి యువ నాయకులు ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్,మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్,యువ నాయకులు మిద్దె హనుమంతు,శక్తి కేంద్ర ఇన్చార్జి పల్లె యాదయ్య, బాయికాడి వెంకటేష్,బిచ్చన్న,మాజీ గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి.

సిపిఎం డిమాండ్

వలిగొండ అక్టోబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రభుత్వంతో ఎలాంటి అనుమతులు (లేసెన్స్) లేకుండా బహిరంగంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్న దళారులపై వెంటనే జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేసారు శనివారం.వలిగొండలో జరిగిన సిపిఎం సమావేశంలో వారు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం నుండి ఎలాంటి లైసెన్సులు లేకుండా రైతుల నుండి ధాన్యాన్ని తక్కువ ధరకు కొంటూ నిలువ దోపిడి చేస్తున్న వారందరిపై చర్యలు తీసుకోవడంలో మండల స్థాయి అధికారులు మార్కెట్ కమిటీ అధికారులు వైఫల్యం చెందారని వెంటనే జిల్లా స్థాయి సివిల్ సప్లయ్ అధికారులు జాయింట్ కలెక్టర్ వీటిపై దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,పట్టణ కార్యదర్శి గార్ధసు నర్సింహా తదితరులు పాల్గొన్నారు

## దంతాన్ పల్లి లో ఆర్థిక సహాయం అందించిన మహేష్ గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 26:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం పోచమ్మ,ఇటీవల అనారోగ్యం కారణం వల్ల, మృతి చెందిన విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకుని,శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5,000 వేల రూపాయలు రైతు సమావేశం అధ్యక్షులు నాగేశ్వరరావు,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుర్గేష్ చేతుల మీదగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో,శ్రీనివాస్,పార్వతలు, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు




ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా అన్నారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలో సేయింట్ జ్యుడ్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ విభాగంలో బృహదీశ్వర్, అభిరామ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గర్వంగా ఉందని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులలో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి వెలికితీయడం వల్ల వారిని అభినందించారు.రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్: 26 హాలియా

మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత సాధించవచ్చు అని హాలియా ఎస్సై సతీష్ రెడ్డి గారు పేర్కొన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధి లోని టైం స్కూల్ వారు నిర్వహించిన హరిత హారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.విద్యార్థిని, విద్యార్థులు పర్యావరణ సంరక్షణ మరియు మొక్కలు పెంపకం పై ర్యాలీ నిర్వహించి అవగాహనా సదస్సు ను ఏర్పాటు చేయటం జరిగింది కార్యక్రమంను ఉద్దేశించి ఎస్సై సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణ లో బాగస్వామ్యులు కావాలి అని సూచించారు. మీరు నాటిన ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు చేస్తుంది అని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటి రెడ్డి, డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## లండన్ లో ఉన్నత విద్యకి బయలుదేరిన పెద్దమారు విద్యార్థి.

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 27:-

:-ఉన్నత చదువుకు స్ఫూర్తి పూలే, అంబేడ్కర్
:-నిరుపేద దళిత విద్యార్థి బాపనపల్లి సునీల్



చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామానికి చెందిన బాపనపల్లి సుగ్రీవుడు, గోవిందమ్మ దంపతుల కుమారుడు బాపనపల్లి సునీల్ ఉన్నత చదువుల కోసం యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్, లండన్ బ్రూ ఆఫ్ న్యూ హమ్, యుకె లో మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ కంప్యూటర్ సైన్స్ కోర్స్ లో చదువుకోవడానికి లండన్ బయలుదేరుతూ తన తరంలో తానే ఉన్నత చదువుల కోసం, ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నానని, ఈ ప్రయత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తిని, ఆయన కల్పించిన హక్కులను ఉపయోగించుకుని చదువు కొనసాగించడం తనకు ఆనందంగా ఉందని సునీల్ అన్నారు. అందుకే మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి లండన్ బయలుదేరారు. పుట్టిన గడ్డకు రుణం తీర్చుకుంటానని సునీల్ అన్నారు.


## శ్రీ రాజరాజేశ్వరి బాణసంచా షాపును ప్రారంభించిన డాక్టర్ తెల్లం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అయ్యప్ప స్వామి టెంపుల్ వెనుక బాణసంచా దుకాణాలలో దీపావళి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన రాజరాజేశ్వరి బాణసంచా షాపు ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అనంతరం ఎమ్మెల్యే ని షాపు యజమానులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్,ఎండి నవాబ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి,అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, భీమవరపు వెంకటరెడ్డి,ఆకుల వెంకట్, రసమళ్ళ రాము,జమిర్,బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పు ఇచ్చిన బిచ్చగాడికి ఐపీ నోటీస్ పంపిన ఘనుడు



పాపం బిచ్చగాడు గోళ్ళల అశోక్....
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

భార్యతో కలిసి ఏళ్లుగా బిచ్చం ఎత్తుకుని పోగు చేసిన డబ్బు.కూతురి చదువుకు ఉపయోగపడుతుందని భావించి. స్థానికంగా తెలిసిన ఓ వ్యాపారికి వడ్డీకి ఇచ్చాడు. వడ్డీ ఇవ్వకపోగా. ఇప్పుడు అసలుకే మోసం వచ్చింది. ఓ ముసలాయన.ఒంట్లో సత్తువలేక బిచ్చగాడిగా మారాడు.. గుడి దగ్గర యాచన చేస్తూ జీవితాన్ని లాగిస్తున్నాడు.. అలా వచ్చిన డబ్బులో కొంత బిడ్డ భవిష్యత్ కోసం దాచుకున్నాడు. ఆ డబ్బు తనకిస్తే అధిక వడ్డీ ఇస్తానంటూ ఆశ చూపిన వ్యాపారి నరసింహా రావు.. తీరా ఇప్పుడు ఐ పీ పెట్టి ముంచేశాడు..బిచ్చగాడితో పాటు మొత్తం 69 మందిని ఆ వ్యాపారి దోచేశాడు.ఖమ్మం జిల్లాలో వింత ఘటన చోటుచేసుకుంది. బోనకల్ మండల కేంద్రంలో యాచకుడి దగ్గర అప్పు తీసుకున్న ఓ వ్యాపారి ఐపీ పెట్టాడు. ఎన్నో ఏళ్ల నుంచి సాయిబాబా గుడి దగ్గర భార్యతో కలిసి అశోక్ అనే యాచకుడు బిచ్చం ఎత్తుకుంటున్నాడు. అయితే మూడు సంవత్సరాల క్రితం వారు దాచుకున్న 50వేల రూపాయాలను అప్పుగా తీసుకున్నాడు హెూటల్ వ్యాపారి నర్సింహారావు. అప్పటి నుంచి వడ్డీ ఇవ్వకపోగా. మొత్తానికే పంగనామం పెట్టాడు. అప్పు తిరిగి ఇవ్వకుండా మొఖం చాటేశాడు వ్యాపారి నర్సింహారావు.

# వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లల వైద్య నిమిత్తం ఏర్పాటు చేసిన ఎన్.ఆర్.సి. లో నిర్దిష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి....... వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక





వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లల వైద్య నిమిత్తం ఏర్పాటు చేసిన ఎన్.ఆర్.సి. లో నిర్దిష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వయస్సు కు తగ్గ ఎత్తు, బరువు లేకుండా ఉండటానికి గల కారణాలు తెలుసుకొని చికిత్సతో పాటు అక్కడే పౌష్టికాహారం అందించి ఆరోగ్యం చేకూర్చేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసిన ఎన్ ఆర్ సి. కేంద్రంలో పూర్తిస్థాయి ఫలితాలు సాధించాలని వైద్యులను ఆదేశించారు. జిల్లాలో దాదాపు 200 వరకు స్యామ్, మ్యామ్ పిల్లలు ఉన్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా గుర్తించడం జరిగిందని వారిని ఎన్.ఆర్.సి. కేంద్రానికి రప్పించి వయస్సుకు తగ్గ ఎత్తు బరువు లేకుండా ఉండటానికి గల కారణాలను అవసరమైన రక్త పరీక్షల ద్వారా తెలుసుకొని సరైన వైద్యం తో పాటు అక్కడే పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇక్కడ ఉన్న వైద్య సిబ్బందితో పాటు ఒక అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్, ఆశా వర్కర్ ను అందుబాటులో ఉంచే విధంగా చూడాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంతమంది పిల్లలను తీసుకువచ్చారు, వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది బరువు పెరిగారా అని ఆరా తీశారు. రిజిస్టరు పరిశీలించారు. ఎన్.ఆర్.సి అనేది ఒక అడ్వాన్సు వైద్య కేంద్రమని, ఇక్కడ పిల్లలను ఆరోగ్యవంతులను చేసేందుకు ఒక నిరీధమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నిబంధనల మేరకు పిల్లల వెంట వచ్చే తల్లికి రోజుకు కొంత డబ్బును చెల్లించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ పై తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించాలని సూచించారు.అనంతరం పక్కనే కొత్తగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆధునిక వైద్య విధానంలో ప్రాణాలు కాపాడేందుకు ఉద్దేశించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరు, వైద్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. లేబర్ శాతం పెంచాలని డిసెంబర్ చివరి నాటికి నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. మాతా శిశు కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న సి.టి స్కాన్ యూనిట్ ను వెంటనే ప్రభుత్వ విద్య శాఖకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సి.టి స్కాన్ అవసరం ఉన్న వారు బయట డబ్బులు వెచ్చించి చేయించుకోవాల్సి వస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించార అనంతరం కలక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. వార్డులు అన్ని తిరుగుతూ రోగులతో మాట్లాడారు. వైద్యం అందుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స నిమిత్తం ఏర్పాటు చేస్తున్న ఆపరేషన్ థియేటర్ గది మరమ్మతు పనులను పరిశీలించారు. మరమ్మతు పనులు పూర్తి అయ్యేలోపు కంటి శస్త్ర చికిత్సకు అవసరమైన యంత్ర సామాగ్రిని తెప్పించాలని, నవంబర్ 4వ తేది వరకు ఆపరేషన్ థియేటర్ పూర్తి కావాలని ఆదేశించారు. ఆసుపత్రిలో డయాలసిస్ వైద్య కేంద్రం పై అంతస్తులో ఉన్నందున రోగులకుఇబ్బందులుఎదురవుతున్నాయని అందువల్ల రోగులను తరలించడానికి అవసరమైన లిఫ్ట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం, సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగారావు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, టి.ఎస్.యం. ఐ.డి.సి. కార్యనిర్వాహక ఇంజనీరు జైపాల్ రెడ్డి, డి. ఈ, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ప్రచార రధాలు ఆవిష్కరణ. నవంబర్ 3న

## బీసీ గర్జన ను విజయవంతం చేయాలి బీసీ జేఏసీ:....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా: అక్టోబర్: 26






నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో జరుగనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట కు మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్ దగ్గర ప్రచార రధాలు ప్రారంభించడం జరిగినది ప్రచార రథాలు గ్రామ గ్రామాన బీసీల చైతన్య యాత్రగా బీసీలను ఒక దగ్గర తీసుకొచ్చే విధంగా ఈ రకాలు ఉపయోగపడతాయని తెలియజేసింది. బిసి జెఏసి నాయకులు మాట్లాడుతూ చేసుకో కన్వీనర్ తమ్ముడు పోయిన అర్జున్ అధ్యక్షతన మరియు బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్ కో కన్వీనర్ కోల సైదులు ముదిరాజ్ తిరుమలగిరి అశోక్ బీసీ గర్జన జరగబోయే కార్యక్రమానికి ముఖ్య నాయకులు రాష్ట్రం నుండి నలుమూలల నుండి వస్తున్నారు.ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీ లకు దక్కాలని,బీసీ లకు రాజ్యాధికారం దక్కాలని,చట్ట సభల్లో బీసీ లకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐ ఏ ఎస్ చిరంజీవులు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్న గౌడ్, మేకపోతుల నరేందర్ గౌడ్, తదితరులు హాజరు కానున్నారని తెలిపారు ఈ కార్యక్రమం తో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన బీసీ సరైన న్యాయం జరుగట్లేదని అన్నారు. బీసీ లను అన్ని పార్టీలు ఓట్లేసే వారిగానే చూస్తున్నాయని అన్నారు బీసీ లకు రాజ్యాధికారం బీసీలంత ఏకమై పోరాటం కొనసాగిస్తామని అన్నారు.. వచ్చే నెల మూడవ తారీకు జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అన్ని బీసీ సంఘాలు,అన్ని కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో దాసరాజు జయరాజు,సింగు రాంబాబు సింగ్ కృష్ణ,మహేష్ గౌడ్, పున్న రాములు, ఈశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు..

# ఈ నెల 29 న నల్లగొండ లో మాదిగల ధర్మయుద్ధ సదస్సును విజయవంతం చేయాలి

యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలి

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు (ఎం)



అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలని యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండలం లో యం యస్ పీ , ఎమ్మార్పియస్, యం యస్ ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు . ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడం మాదిగల, యస్సీ ఉపకులాలకు ద్రోహం చేయడమే అని . ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టిచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు.రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెట్టొద్దని అన్నారు.తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు.ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు కట్టుబడి ఉండాలని అన్నారు.కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి.అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఉమ్మడి నల్లగొండ మాదిగల ధర్మయుద్ధ సదస్సును 29 న ఉదయం 11 గంటలకు నల్లగొండ లో నిర్వహిస్తున్నామని , ముఖ్య అతిథిగా శ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు.కావున మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ, ఎమ్మార్పియస్,యం యస్ ఎఫ్ నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, గట్టు రాములు మాదిగ, యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, మందుల విజయ్ మాదిగ,కానుకంట్ల నవీన్ మాదిగ, వేముల భిక్షపతి మాదిగ, కదిరే సాయి వినయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలి

మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ కి వినతి పత్రం సమర్పించిన మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కే. రవిచంద్రన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపాలిటీలో 2024 అక్టోబర్ 26న మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలపై సమావేశం జరిగింది.ఈ సందర్భంలో, మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కే. రవిచంద్రన్ మరియు రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ కి వినతి పత్రం సమర్పించారు.అనంతరం, వారు మెట్ పల్లి మున్సిపాలిటీలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, గత 25-30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని, కార్మికులకు పనిముట్లు, బట్టలు, సబ్బులు, నూనెలు, పండుగ సెలవులు, సీ.ఎ.లు వంటి అనేక ప్రయోజనాలు ఇవ్వాలని పేర్కొన్నారు.అలాగే, మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా జీరో వన్ జీరో హెడ్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ లో ఉన్న ఏడు నెలల ఏరియాస్‌ను తక్షణమే విడుదల చేయాలని కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర నాయకురాలు మధురమ్మ, కార్యదర్శి హుస్సేన్, అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు శ్రీకాంత్, సుమన్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేయాలి సీపీఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ జిల్లా: అక్టోబర్ :26



ఎన్నికల ముందు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అన్నారు. శనివారం నిడమనూరు సిపిఎం ఆఫీసులో నిర్వహించిన వేంపాడు సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటనెలకొరిగి తీవ్రంగా నష్టపోయారని, ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు మద్దతు ధర చెల్లించాలని, అకాల వర్షానికి వారి పొలాలు మొత్తం పడిపోయారని ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలని ఆయన సందర్భంగా కోరారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులకు అందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ జరగలేదని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్లస్థలాలు కేటాయించాలని, పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు. గత పది సంవత్సరాలుగా అర్హులైన పేదలు ఇళ్లస్థలాలు పెన్షన్లు, రేషన్ కార్డు, లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని.. పేదల కనీస అవసరాలు తీర్చకుండా గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం వల్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడారనీ తెలిపారు, ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేసి ప్రజాపాలన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. మండలంలో నిర్వహించబోయే ఇందిరమ్మ కమిటీలలో పారదర్శకత ప్రదర్శించి రాజకీయాలకతీతంగా ఎంపిక జరగాలని కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ కమిటీల్లా ఉండకూడదని వారు సూచించారు. కమిటీలలో,లబ్ధిదారుల ఎంపికలలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, పారదర్శకత ప్రదర్శించకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని వారు సందర్భంగా హెచ్చరించారు, వెంపటి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వేంపాడు గ్రామ సిపిఎం శాఖ కన్వీనర్ గా ఏకగ్రీవంగా వెంపటి మహేష్ ను ఎన్నుకున్నారు,ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మల్లీ కంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, కొండ రమేష్, కూడలి నాగరాజు, మలపరాజు యాదయ్య, నడ్డి నాగరాజు, మల్లికంటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## కన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన హాలియా నాయి బ్రాహ్మణ సంఘం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్ అక్టోబర్: 26 హాలియా

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం అనుముల మండలం అనుముల గ్రామంలోనిన్న సాయంత్రం స్వర్గస్తులైన నాగేల్లి కన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేసిన హాలియా నాయి బ్రాహ్మణ సంగం ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షులు సురభి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పేరూరి సతీష్, నియోజక వర్గ అధ్యక్షులు నాగేళ్ల నరేందర్, సంగం నాయకులు, సురభి కృష్ణయ్య ,సురభి కిష్టయ్య, రేకులరాపు యాదగిరి, సురభి వెంకన్న , కూడికిల్ల ఆంజనేయులు, అనుముల పరమేష్, పేరూరు పుల్లయ్య, లింగంపల్లి శ్రీ కాంత్ , మాచర్ల దివాకర్, రాచమల్ల సంతోష్, రాజు, మహేష్, పేరూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# కోర్టు కేసులలో శిక్షల శాతం పెరిగేలా కోర్టు డ్యూటీ అధికారులు పని చేయాలి

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక కేసుల దర్యాప్తులో సాక్ష్యాదారాల నమోదు కీలకం ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి



వనపర్తి జిల్లా కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచేలా కోర్టు డ్యూటీ అధికారులు సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శనివారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని ఎస్పీ గారు చెప్పారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, కోర్టు క్యాలండర్, పెండింగ్ కేసులపై, నాన్ బెయిలబుల్ వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. కేసుల్లో నిందుతులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని, కోర్టు అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా సాక్షులను, నింధితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు విధులకు సంబంధించి పక్కా కార్యాచరణ ప్రణాళికను అవలంభించాలని కేసు ట్రయల్స్ లలో సి.డి.లు నమోదు చేసుకోవాలన్నారు. బాధితులకు, సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, డిసిఆర్బీ ఎస్సై,రవిప్రకాష్, జిల్లా కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్, సత్యం తో పాటు జిల్లాలోనిఅన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పన పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

ప్రజాగొంతుకన్యూస్(మెదక్ ప్రతినిధి):





శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపరిచేందుకు శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపాదనలు తయారుచేసి అందించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సూచించారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిపాదన సిద్ధం చేసే దిశగా చర్చిస్తున్నట్లు చెప్పారు మెదక్ ఎంట్రన్స్ లో వెల్కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చే విధంగా చూపరులను ఆకట్టుకునే విధంగా తయారు చేయించాలన్నారు, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్లో కుక్కల,కోతులజంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం, వైద్య కళాశాల ప్రాంగణంలో హాస్పటల్, స్టాఫ్ క్వార్టర్స్ సిబ్బంది వసతి గృహాలు, ఎస్టిమేట్స్ సిద్ధం చేయడం, టూరిజం అభివృద్ధిఏడుపాయల వనదుర్గ దేవాలయానికి సంబంధించి రోడ్డు వైడింగ్ ,, హోటల్ కం టూరిజం గెస్ట్ హౌస్, మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు,మెదక్ చర్చి, సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని చర్చి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా మెదక్ చర్చి ప్రాంగణం లో సభ్యులతో సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు. మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఇరిగేషన్ చెరువులు మినీ ట్యాంక్ బండ్స్, మెదక్ పోర్ట్ అభివృద్ధి, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసే దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఇరిగేషన్ ,దేవాదాయ వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెంటలో పోయే చేపల వ్యర్థాన్ని సేంద్రియ ఎరువుగా తయారుకు

మత్స్య సహకార సంఘాలకు ఆర్థికంగా బలోపేతం
తెలంగాణ ఫీషరీ సోసైటీ రాష్ట్ర అధ్యక్షుడు పిట్టలు రవీందర్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా అక్టోబర్ 27: పెంటలో పోయే చేపల వ్యర్థాన్ని సేంద్రియ ఎరువుగా తయారు చేసి మత్స్య సహకార సంఘాలకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ ప్రయోగాన్ని చేసామని తెలంగాణా ఫిషరీ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు పిట్టల రవీందర్ శనివారం మాట్లాడుతూ మంచిర్యాల పరిధిలోని ఇందారం గ్రామంలో గల మహిళా మత్స్య సహకార సంఘం ద్వారా ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో చేపల వ్యర్థ్యాలతో సేంద్రియ ఎరువుల తయారీ పై ప్రయోగాన్ని చేయడం జరిగినది దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఈ సాహసాన్ని మంచిర్యాల జిల్లా లోని మత్స్య సహకార సంఘాలు చేసాయి అని అన్నారు, చేపల వ్యర్థాలు అంటేనే పనికి రాని దుర్వాసన కలిగినవి అని అభిప్రాయం ఉంటుందని, అలాంటి దుర్వాసన కలిగిన వ్యర్థాలను పంట పొలాలకు ఉపయోగించే సేంద్రియ ఎరువులుగా మార్చుకోవచ్చు అని ఆయన తెలిపారు, ఇందారం గ్రామం మహిళా మత్స్య సహకార సంఘం మొక్కవోని దీక్షతో 40 రోజుల పాటు చేపల వ్యర్థాలతో చేసిన ప్రయోగంలో వీరి పాత్ర గొప్పదని కొనియాడారు. ఈ ప్రయోగం ద్వారా భవిష్యత్ తరాల మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ కో-ఆర్డినేటర్ తాళ్లపల్లి కిరణ్,బోయిని శివకుమార్, ఇందారం మహిళా మత్స్య సహకార సంఘం అధ్యక్షురాలు తోగరి లలిత, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజల పాలిట వరంగా, తోడ్పాటునందిస్తోందని,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన బద్క పూజకు రూ.2లక్షల 50వేలు మరియు తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన అల్వాల తిరుపతయ్యకు రూ.2లక్షల 50వేల ఎల్ఓసి ( ఎల్ఓసి సీఎం సహాయనిధి ద్వారా మంజూరు చేసి, శనివారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమని, పేదలు ఆర్థిక కారణాలతో అనారోగ్యం చెందితే, కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు సీఎం సహాయనిధి పథకం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. అటువంటి కష్టాల్లో తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెదురువెల్లి భాస్కర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, అనుమగళ్ళ రమేష్, దిద్దెల ముత్యాలు, రామకృష్ణ, ఖాజా పాషా, హరి ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, బద్క తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న షాపులను తొలగించకుండా చూడండి.

కొలను హన్మంత్ రెడ్డికి వినతి పత్రం అందజేత
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార షాపులను జీహెచ్ఎంసీ వారు తొలగించకుండా కాపాడాలని శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 13 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాల నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం ప్రక్కన మసీదుకు ఎదురుగా గల రోడ్డు ప్రక్కన వారి జీవనోపాధి కోసం చిన్న చిన్న షాపులు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు.కాని ప్రస్తుతం తమ పొట్టకొట్టే విధంగా జిహెచ్ఎంసి అధికారులు తమ షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారని వాపోయారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి చిరు వ్యాపారస్తులు యధావిధిగా వ్యాపారాలు చేసుకొని తమ జీవనాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అట్టి స్థలాలను తమకే చెందేవిదంగా కేటాయించి న్యాయం చేయాలని వినతి పత్రంలో తెలిపారు. అందుకు కొలన్ హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి తప్పకుండా చిరువ్యాపారులకు న్యాయం జరిగేవిదంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిరువ్యాపారులు శ్రీనివాస్ రెడ్డి, భాన్స్ వాడ వెంకటేష్, నర్సింహా, నాగభూషణం, మహేష్, పుష్పలత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బస్ స్టాప్ లో ఫ్యాన్లు, బల్బుల పునరుద్ధరణ.

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 27:-

:-6 ఏళ్ల క్రితం ఎస్పీ అపూర్వ రావు వితరణ. :-గత రెండు ఏళ్లుగా రిపేర్ కు నోచుకోని ఫ్యాన్లు. :-రిపేర్ చేయించి పునరుద్ధరించిన పెరుమాళ్ళ శ్రీనివాస్





చిన్నంబావి మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ బస్టాప్ లో ఆరేళ్ల క్రితం నాటి జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఐపీఎస్ సహకారంతో ఎస్ఐ తిరుపాజీ ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, బల్బులు గత రెండు సంవత్సరాలుగా రిపేరుకు నోచుకోకపోవడంతో ప్రయాణికులకు పలు ఇబ్బందులు నెలకొన్నాయి. దీంతో స్థానిక మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెరుమాళ్ళ శ్రీనివాస్ సొంత ఖర్చులతో వాటిని పునరుద్ధరించి శనివారం ఎ ఎస్సై పబ్బతి రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.దీంతో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేసి శ్రీనివాస్ ను అభినందించారు.అనంతరం ఎస్ఐ పబ్బతి రమేష్.మాట్లాడుతూ చిన్నంబాయి మండల కేంద్రం సీసీ కెమెరాల నిఘాలో ఉందని, ఇంకా ఎవరైనా వ్యాపారస్తులు వారి షాప్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోకపోతే, చేసుకోవాలని సూచించారు. మండలంలో ఎవరైనా కొత్తవారు సంచరిస్తే, స్థానిక పోలీసులకు సమాచారం అంది ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య, హోంగార్డులు లక్ష్మణరావు, శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు గజ్జి ఇదన్న, దాసరి శ్రీనివాసులు, పెరుమాళ్ళ తిరుపతయ్య,శంకర్,జహంగీర్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వం వేగవంతం చేద్దాం

మన ప్రధాని మోడీ పరిపాలన భేష్



తెలంగాణ లో కూడా వచ్చిది బీజేపీ ప్రభుత్వం ,కక్కునూరి వెంకటేష్ గుప్తా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి.కందురీ మనోహర్ రెడ్డి బీజేపీ జిల్లా సభ్యత్వ కో కన్వీనర్.కమ్మరి భూపాల్ చారి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు.

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

చౌదరిగుడా మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కురుమయ్య, అనిల్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా, బీజేపీ జిల్లా సభ్యత్వ కో కన్వీనర్ కందూరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ సభ్యత్వానికి ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ చివరి 3 రోజులు ప్రతి భూత్ లో 100 కి తగ్గకుండా సభ్యత్వం చేసి, కమిటీ ఏర్పాటకు అర్హత సాధించే విధంగా సభ్యత్వాలు చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాల భద్రత కోసం భారతీయ జనతా పార్టీని బలపరచాలని కోరారు. వీఈ కార్యక్రమంలో రామ్, లక్ష్మణ్, గొల్ల, రాజు, బల్వంత్ వెంకటేష్, హరీశ్ పటేల్, రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి రాకుండా వ్యాధినివారణ టీకాలు.



ప్రజాగొంతుక న్యూస్ పాపన్నపేట

గాంధారి పల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది 86 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టీకా యొక్క రోగ నిరోధక శక్తి సామర్థ్యాన్ని పరీక్షించే నిమిత్తం టీకా ఇవ్వడానికి ముందుగానే సీరం రక్త నమూనాను సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సంగారెడ్డి సహాయ సంచాలకులు డాక్టర్ పవన్ కుమార్ గారు, మండల పశువైద్యాధికారి డాక్టర్ సౌమ్యరెడ్డి గారు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, ఎం సతీష్ కుమార్, కాజా సలావుద్దీన్, శివాజీ సురేష్, భూపాల్ గౌడ్, సిబ్బంది యాదయ్య, బాలరాజ్, సయ్యద్, గోపాల మిత్ర షర్ఫుద్దీన్, గ్రామ రైతులు , పశుపోషకులు పాల్గొన్నారు

# ఉత్తమవిలేఖరికి ఘనసన్మానం



నస్పూర్, అక్టోబర్ 26, ప్రజా గొంతుక:

ప్రజాపక్షం పత్రిక లో శ్రీరాంపూర్ విలేఖరిగా పనిచేస్తున్న కుమ్మరి సతీష్ రాసిన కథనాలలో "రాలుతున్న విద్యా కుసుమాలు" అనే కథనాన్ని సంస్థ యాజమాన్యం ఎంపిక చేసి ఆయనకు హైదరాబాదులో తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించి రాష్ట్ర ప్రథమ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా శనివారం నస్పూర్ లోని ప్రెస్ క్లబ్ లో శ్రీరాంపూర్ ప్రాంతం ఐఎన్టియుసి నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోల్ బెల్ట్ ఏరియా శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన సతీష్ సింగరేణి కార్మిక కుటుంబం నుండి ఈరోజు ఈ ప్రాంత వాసులు గర్వపడే స్థాయికి చేరి, ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా తన పాత్రికే వృత్తికి న్యాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అలాగే భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఈ ప్రాంతానికి వన్నె తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, కేంద్ర నాయకులు కలవేణ శ్యామ్, గరిగే స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్ రవి, ఏరియా నాయకులు వెంగళ కుమారస్వామి, గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్, శరత్, రాజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతి విద్యాలయ స్కూల్ లో ఆహ్లాదకరంగా ఎడ్యుకేషన్ ఎక్స్ పో



కూకట్ పల్లి ప్రజా గొంతుక

కూకట్ పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మ బండ భారతి విద్యాలయ పాఠశాలలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో ఆకర్షణీయంగా జరిగింది. శనివారం పాఠశాల ప్రాంగణం లో ఎల్.కె.జి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల నమూనాలు,ప్రాజెక్ట్స్ వర్క్ పనులు తయారు చేసి తీసుకొని వచ్చారు.పిల్లలు తెచ్చిన నమూనాలను పాఠశాల ఛైర్మెన్ ఇంద్రసేన రెడ్డి, హెడ్మాస్టార్, ఉపాధ్యాయురాళ్లతో కలిసి సందర్శించారు.విద్యార్థులు వారు తెచ్చిన ఇన్నోవేటివ్ ల గురించి చక్కగా వివరించారు. అనంతరం ఛైర్మెన్ మాట్లాడుతూ...విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టడానికి ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడుతాయని పిల్లలు తెచ్చిన ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లితండ్రులతో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ ఆంజనేయులుకు ఘనంగా సన్మానం



మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైనా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాహిద్ పూర్ ఆంజనేయులును మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి మరియాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య, బక్కరెడ్డి, బండ వెలికిచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు కోట్ల మైపాల్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పిల్లి నారాయణ,గ్రామ యూత్ అధ్యక్షులు ప్రభాకర్,ఎల్లప్ప,కూర చెన్నప్ప,కాశముని నర్సింలు, రాకొండ బిచ్చన్న,జుట్టు చిన్న రెడ్డి, కావాలి రాములు,మడుగు హనుమంతు,నరసింహారెడ్డి, రాజేందర్ రెడ్డి,బోయ చంద్రయ్య, చిన్నయ్య,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సలహాదారులు మాస గల రాములు,మరియు గ్రామ పెద్దలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి ని మరొకసారి గెలిపించుకుందాం... మధుసూదన్



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరొకసారి గెలిపించుకుందాం అని కోరుతూ గుర్రంపోడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో తేనెపల్లి ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ అర్హత గల ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఫారం- 19 ను ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గుర్రంపొడు మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, తేనెపల్లి ప్రధానోపాధ్యాయులు వహీదుద్దీన్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిదితుడు బురిడీ బాబాను 15 గంటల్లో పట్టివేత

పోలీసులకు ధన్యవాదాలు తెలిపిన సింగారం గ్రామ ప్రజలు ఆత్మకూరు మండల ప్రజలులి ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు( ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో సింగారం గ్రామం మధిర శేరుబావీ దగ్గర శుక్రవారం రోజు సత్తిరెడ్డి ఇంటికి బాబా వేషధారణలో వచ్చి బాగుచేస్తానని రూ. 38,500 నమ్మించి, మోసగించిన కేసులో నిందితుడు షేక్ సత్తార్ మియా తండ్రి జానీమియా వయస్సు56సంవత్సరాలు గ్రామం తోపుచర్ల మండలం మాడ్గులపల్లి జిల్లా నల్లగొండ. శేరుబావీ సత్తిరెడ్డి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ బురిడీ బాబాను ఆత్మకూరు మండల పోలీసులు చాకచక్యంగా 15గంటల్లో పట్టుకుని స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా పోలీసులను సింగారం గ్రామం మరియు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మదనపల్లి పాత తండా ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండా ముఖద్వారాన్ని శనివారం ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలకు ముఖద్వారాలు గ్రామ ముఖచిత్రాన్ని మెరుగు పరుస్తాయని, గ్రామానికి ప్రత్యేక గుర్తింపును ఇస్తాయని తెలిపారు. ఈ అవకాశంతో గ్రామ ప్రజలకు అభివృద్ధి పనులను అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరాటి తన్వి రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నీల మోహన్ నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కే. చంద్ర రెడ్డి, గుడాల కృష్ణ గౌడ్, అశోక్, కోటేష్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, జుర్కి రమేష్ పటేల్, అశోక్, మనోజ్ పటేల్, హైమద్ అలీ, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకుడు చేబ్రోలు.



ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ మండలం రావినూతల గ్రామంలో జరిగిన గ్రామ కాంగ్రెస్ నాయకులు షేక్ జానీ కుమారుడు సద్దాం హుస్సేన్ వివాహ వేడుకకు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,రమా దంపతులు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మూసి పునర్జీవం ప్రజా చైతన్య యాత్రకు అపూర్వ స్పందన



ఈ యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసి పునర్జీవ ప్రజా చైతన్య యాత్రకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చిందని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు చైతన్య యాత్రలు భాగంగా జిల్లాలో అనేకమంది ప్రజలు రైతులు సంతోషం వ్యక్తం చేశారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి.ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు


# జంగారెడ్డిపల్లి గ్రామ అంగన్వాడీ పాఠశాలలో బాత్రూం నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సాయం



ప్రజా గొంతుక /కల్వకుర్తి

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలలో బాత్రూం సౌకర్యం లేకపోవడంతో చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం, ఈ సమస్యను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ, మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారికి తెలియజేశారు. సమస్యకు ప్రతిస్పందించిన ఉప్పల వెంకటేష్,తన ట్రస్ట్ ద్వారా బాత్రూం నిర్మాణం చేపట్టి, పాఠశాలకు అందజేశారు. ఈ సేవకు కృతజ్ఞతగా గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్ గిరిజ, ఎంపీపీ, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు



ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో బోడిపల్లి ఏసుపాధం కుమార్తె ప్రియవాహిని రమేష్ ల వివాహ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ మల్లిఖార్జున్ రెడ్డి, జమలయ్య, బొడిపల్లి మహేష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్






మధిరలో 2 కోర్టు కాంప్లెక్స్ లు, రికార్డ్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పి. శ్రీ సుధమధిర లో రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 2 కోర్టు కాంప్లెక్స్ లు, రూ. 39 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రికార్డ్స్ భవన నిర్మాణ పనులకు శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, ఖమ్మం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి పి. శ్రీ సుధ, హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, కాజా శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ న్యాయమూర్తి జి. రాజగోపాల్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భవన ప్లాన్ ను న్యాయమూర్తులు పరిశీలించారు. పనులు ప్రారంభించి, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని న్యాయమూర్తులు అన్నారు.అనంతరం రిక్రియేషన్ క్లబ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సీనియర్ సివిల్ కోర్ట్ ను న్యాయమూర్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర సీనియర్ సివిల్ న్యాయమూర్తి మీరా ఖాసీం సాహెబ్, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, న్యాయమూర్తులు ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్ తహసీల్దార్ రాంబాబ న్యాయవాదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో మరియు ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ ఐకాస మహాధర్నాను జయప్రదం చేద్దాం

యూనియన్ ఆధ్వర్యంలో మహాధర్నా వాల్ పోస్టర్ విడుదల
ప్రజా గొంతుక /, రంగారెడ్డి జిల్లా బ్యూరో




మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను యూనియన్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతల నందకిషోర్, రాష్ట్ర అధ్యక్షుడు, పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. 29వ తేదీన జరగనున్న ఈ మహాధర్నాలో ప్రతి ఆటో, టాక్సీ, డీసీఎం, జీపు, కారు, స్కూల్ వ్యాన్, అంబులెన్స్ డ్రైవర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణలో రేవంత్ రెడ్డిగారి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రైవేట్ రవాణా కార్మికులు, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.పార్కింగ్ సమస్యలుచలాన్ల పెంపుఉచిత బస్సు ప్రయాణం ఈ అంశాల వల్ల ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది. హైదరాబాద్ పట్టణంలో ఉచిత బస్సు ప్రయాణానికి తోడు ఉబర్, ఓల, ర్యాపిడ్ వంటి యాప్స్ ఆటో డ్రైవర్ల ఉపాధిని భారీగా దెబ్బ తీస్తున్నాయి. 57 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నా, ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టడం లేదు.

డిమాండ్స్:

1. ఆటో, టాక్సీ డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసే అక్రమ వ్యాపారాలను నిషేదించాలి.
2. 2. మహాలక్ష్మి పథకాన్ని పునరాలోచన చేయాలి.
3. గ్రేటర్ హైదరాబాద్లో ఆటో మీటర్ రేట్లు పెరగాలి.
4. పార్కింగ్ స్థలాలు కేటాయించాలి.
5. ఆత్మహత్యలు చేసుకున్న డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి.
6. ఆటో మరియు ప్రైవేటు రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
7. రెడ్ అంబులెన్స్ వ్యాపారం అరికట్టాలి.
8. వన్ నేషన్ వన్ టాక్స్ విధానం అమలు చేయాలి.
9. 9. వాహనాల స్క్రాప్ పాలసీ అమలు చేయాలి.
10. డ్రైవర్ల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించాలి.

ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ రవీందర్, నరసింహ, సలీం, జగదీష్, శీను, రంజిత్, లడ్డు కృష్ణ, శ్రీశైలం, దర్శన్, ప్రవీణ్, రవి, రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం




కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

తలకొండపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాలు లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, దీన్ని దృష్టిలో పెట్టుకొని తలకొండపల్లి గ్రామ ప్రదాత మాజీ జెడ్పిటిసి శ్రీఉప్పల వెంకటేష్ గారు తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ సార్ గారికి 100000 లక్ష రూపాయలు సీసీ కెమెరాలకు అందజేయడంజరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కండె జగదీశ్వర్ తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య పెరుమళ్ళ ఆంజనేయులు సింగిల్ విండో డైరెక్టర్సపోతుగంటి యాదయ్య కటికల శేఖర్ మాజీ ఎంపీటీసీ జంగయ్య చలిచీమల మల్లేష్ పోతుగంటి మల్లేష్ పేరుమల శీను పొన్నగంటి రవికుమార్, విటల్, పోతుగంటి వెంకటయ్య, దశరథ, నూకం కోటీశ్వర్ కటికల పాండు కటికేల మధు రొయ్యల యాదయ్య ఇట మోని సత్తయ్య ఇటమోని వెంకటేష్ బొజ్జం మల్లేష్ బొజ్జం మహేష్ శ్రీరాములు మహేష్ ప్రశాంత్ డాక్టర్ రవి దీప్లా కర్ణ, పి రవి తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, అంకిత భావంతో, సమన్వయంతో పని చేయాలి:ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 26 : శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఒలతొ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డి పి ఓ దేవ్ రాజ్ లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా విధి నిర్వహణలో ఎన్నో మంచి పనులు చేసే అవకాశం ఉంటుందని దీన్ని సద్వి నియోగం చేసుకొని మనసుకు సంతృప్తినిచ్చే విధంగా మనసు పెట్టి పనిచేయాలన్నారు. జిల్లాలోని 31 వసతి గృహాల్లో అత్యవసర మైన 3 పనులను తక్షణమే నివేదిక సిద్ధం చేసి సమర్పించాలనీ అధికారులను సూచించారు. 3 రోజులలో పనులకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఎంతో డబ్బును వెచ్చిస్తుందని అన్నారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల పర్యటనలో తప్పని సరిగా హాస్టల్స్, పాఠశాలలు తనిఖీ చేయాలని, పర్యటనలు వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యా ప్రమాణాలు పెంపొందించేందు కు దోహదపడుతుందని అన్నారు. గ్రామాల్లో నీటిని సకాలంలో, సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడం పై మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గ్రామాల్లో వాటర్ లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.అన్నీ కులాల సామజిక వర్గాలకు సంబందించిన ఆర్థిక పరమైన, సామజిక పరమైన మరియు రాజకీయ పరమైన సమస్యల గురించి మండల కేంద్రము లలో సమావేశాలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశం లో మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, ఆర్ డబ్లుఎస్ డి ఈలు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు

# దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి.

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి మెదక్):



అనుమతిలేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు -1884 మరియు రూల్స్ - 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడును, జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, ఈ రోజు మెదక్ జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత పోలీస్ డివిజినల్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందగలరు. దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించగలరు,ఎవ్వరయిన సంబంధిత పోలీస్ డివిజినల్ స్థాయి అధికారి నుండి అనుమతిలేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు -1884 మరియు రూల్స్ - 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడును, టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి,టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి,ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు, అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు,తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి,జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి, దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ఎక్స్ట్రిమిషన్లు ఉంచాలని సూచించారు, బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు, అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా జిల్లా పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, టపాసుల దుకాణానికి నిర్ధేశిత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. విధ్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల %చీూజ% అనుమతి తప్పనిసరి ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి,200 లీటర్ల వాటర్ బ్యారల్ ఉంచాలి. నాలుగు ఇసుక బకెట్లు ఏర్పాటు చేసుకోవాలి. నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి,దుకాణంలో ల్యాంప్‌లు, పెట్రోమ్యాక్స్‌లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు, జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి,దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి,గోదాం ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలి.

# తలకొండపల్లి ఎబివిపి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు




తలకొండపల్లి శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ ఉన్న 7400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 7400కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి మరోవైపు తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుంది. ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. స్కాలర్షిప్ లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్ అవసరం కానీ కలశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత కొన్ని రోజులుగా ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు అయిన ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయింది.కాబట్టి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న 7400 కోట్లు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి రాష్ట్ర నాయకుల కట్టుమాల విజయ్ కుమార్,ఇస్లావత్ వెంకటేష్ నాయక్,లండం మల్లేష్,లినగర నాయకులు,భరత్,నందు,మల్లేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హై కోర్టు న్యాయమూర్తులను సన్మానించిన డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





మధిర లోని సబ్ కోర్టు ప్రారంభోత్సవం మరియు రెండు కోర్టుల భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన హైకోర్టు గౌరవ న్యాయమూర్తులు శ్రీ సుధా ని భీమపాక నాగేష్ ని మరియు కాజ శరత్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మన్ కటికల సీతారామి రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కోట జయరాజు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సోమత లేని కాలేజీ విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తున్న యువ నాయకుడు: తోకల మురళి కృష్ణ

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్: యువ నాయకుడు తోకల మురళి కృష్ణ నిరుపేద కాలేజీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. విద్యను పొందాలని కోరుకునే యువతకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రతి సంవత్సరం ఫీజుల నిమిత్తం ఈ సహాయం జరుగుతుంది.మురళి కృష్ణ, యువజనుల మరియు విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేస్తూ, అనేక విద్యార్థులకు పుస్తకాలు, ఉపకరణాలు మరియు ఇతర అవసరమైన వనరులు అందించారు. ఆయన విద్యార్థుల విజ్ఞానం మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు అండగా నిలబడటం ద్వారా సమాజంలో మంచితనాన్ని వ్యాపింపజేయడానికి కృషి చేస్తున్నారు.మురళి కృష్ణ మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థికి మంచి విద్యను అందించడం అనేది మాకు కచ్చితంగా విధి. విద్య అనేది మన సమాజాన్ని మార్చే శక్తి. అందువల్ల, నేను నా సామర్థ్యాన్ని ఉపయోగించి సాధ్యమైనంత మంది విద్యార్థులకు సహాయం చేయాలని ప్రయత్నిస్తున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా, మురళి కృష్ణ తన నాయకత్వం మరియు సానుకూల ఆలోచనలను ప్రదర్శించి, ఇతర యువతను కూడా సమాజ సేవలో పాల్గొనడానికి ప్రేరేపిస్తున్నారు.సమాజంలో ఇలాంటి మార్పులు తీసుకురావడానికి యువత ముందుకు రాకపోతే, అవి సాధ్యం కాదనే సందేశాన్ని మురళి కృష్ణ పంచిస్తున్నారు.

# బెటాలియన్ పోలీసుల వి వాంట్ ఏక్ పోలీస్ నినాదంతో కుటుంబ సభ్యుల నిరసన




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శనివారం

టిజిఎస్పి బెటాలియన్ ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులు వి వాంట్ ఎక్ పోలీస్ అంటూ నినదిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై తమ నిరసన వ్యక్తం చేసినారు రాష్ట్రంలో ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని,సిఎం రేవంత్ పోలీస్ కుటుంబం నుండే వచ్చి మా బాధ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా భర్తలు చేసేది పేరుకే పోలీస్ ఉద్యోగమని కానీ వారి చేత నిత్యం మొక్కలకు నీరు పట్టడం,చెత్త చెదారం ఏరి వేయడం లాంటి కూలి పనులు చేపిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మేల్కొని తమకు తగిన న్యాయం చేయాలని చంటి పిల్లలతో సహా తమ ఆవేదన వ్యక్తం చేశారు

# కేంద్ర మంత్రి. కిషన్ రెడ్డి ని కలసిన.తెలంగాణ ఉద్యమకారులు



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని.. టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో కలిసి తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు తోడ్పాటును అందించాలని కోరారు.ఈ సందర్భంగా కొంతం యాదిరెడ్డి కిషన్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ 60 ఏండ్ల ఆకాంక్ష 14 ఏండ్ల ఉద్యమం వేలమంది బలిదానంలక్షల మంది పోరాటంకోట్లాదిమంది ఆరాటంసాధించుకున్న తెలంగాణ లో ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశాడు.

# తెలంగాణ ఉద్యనేతకు సన్మానం




కల్వకుర్తి నియోజకవర్గం నుండి గెస్టు లెక్చరర్స్ రాష్ట్ర

వర్కింగ్ ప్రెసిడెంట్ గా అయిల సదానందంగౌడుకు సన్మానం గెస్టు లెక్చరర్స్ సంఘం నుండి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కల్వకుర్తి ముద్దుబిడ్డతెలంగాణ ఉద్యమనేతఉన్నత విద్యావంతులైనఅయిల సదానందం గౌడ్ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగాకల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోశాలువా కప్పి సన్మానిస్తున్నకల్వకుర్తి తాలూకా బిసి సబ్ ప్లాన్ అద్యక్ష ,ప్రధాన కార్యదర్శులుతెలంగాణ ఉద్యమకారులుకానుగుల జంగయ్య,రాజేంధర్ గారు,గోపాల్ గారురమేష్ చారి గారు, ఆర్టీసీ మల్లన్న గారు

# ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల ప్రతిభ అభినందనీయం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని, గుణాత్మకమైన విద్యాసాధనతో నరసాపురం ప్రాథమిక పాఠశాల ముందుకు నడుస్తున్నదని నర్సాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నరసాపురం ప్రాథమిక పాఠశాలను రిసోర్స్ పర్సన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలోని విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుణాత్మకమైన విద్యాసాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని, పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనా ప్రక్రియ, విద్యార్థుల చురుకుదనం ఎంతో సంతృప్తిని ఇచ్చాయని అన్నారు. అదేవిధంగా పాఠశాలలోని తరగతి గదులను విద్యార్థులను ఆకర్షించే విధంగా ఇంటిదిద్దడంతో ఒక ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. ఒకటి మూడు ఐదు తరగతుల విద్యార్థుల కు తెలుగు ఇంగ్లీష్ పాటలపై డిక్టేషన్ నిర్వహించి వారి ప్రతిభను పరిశీలించి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ జి. దుర్గారావు, ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఆశాలత, ఉపాధ్యాయురాలు చంద్రకళ, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



సందర్శించిన జిల్లా పశువైద్య అధికారి డా. శ్రీనివాస్ కుమార్ మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మానిటరింగ్ ఆఫీసర్ డా.అనిల్ కుమార్ మాడ్గుల్ మండల పరిధిలోని అప్పారెడ్డి పల్లి లో జరిగిన టీకాల కార్యక్రమమునకు జిల్లా పశువైద్య అధికారి డా. శ్రీనివాస్ కుమార్ మరియు టీకాల కార్యక్రమం మానిటరింగ్ ఆఫీసర్ డా. అనిల్ కుమార్, సహాయ సంచాలకులు సందర్శించడం జరిగినది. మండల పరిధిలో ఇప్పటి వరకు మొత్తం 5341 పశువులకు టీకాలు వేయడం జరిగింది, ఇంకనూ 6000 వరకు పశువులకు టీకాలు వేయాల్సి ఉంటుంది.రైతులు అందరూ తమ పశువులకు ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేయించాలి అని సుచించడమైనది.వచ్చే నెల 14 వ తేదీ వరకు అన్ని గ్రామాలలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పండ్ల పంపిణీ

ప్రజా గొంతుక/ గూడూర్/ అక్టోబర్/ 26



గూడూరు మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన గూడూరు సిఐ కలకోట బాబురావు, ఎస్సై గిరిధర్ రెడ్డి

# పూర్తి రాయితీ పై సబ్సిడీ ప్రొద్దు తిరుగుడు విత్తనాలు...

ఓదెల వ్యవసాయ అధికారి బి. భాస్కర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :





ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ పూర్తి రాయితీ పై సబ్సిడీ ప్రొద్దు తిరుగుడు విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వంట నూనెల పై డిమాండ్ దృష్ట్యా రైతు సోదరులు నూనె గింజల పంటలు సాగు చేసినట్లు అయితే అధిక ఆదాయం పొందవచ్చు అన్నారు. టెల్వన్ టెక్ ఎస్ యూ నః 1 అనే హైబ్రిడ్ విత్తనం అందుబాటులో వుంది అన్నారు. నీరు నిల్వనీ తటస్థ నేలలు అయిన ఎర్ర , చల్క, రేగడి నేలలు అనుకూలం. ఈ హైబ్రిడ్ వానాకాలం మరియు యాసంగి సీజన్ లో విత్తు కోవచ్చు. యాశంగి లో అక్టోబర్ నవంబర్ మాసలలో విత్తుకోవచ్చు. మండల కేంద్రము లో నీ రైతు వేదిక లో విత్తనాలు అందుబాటు లో ఉన్నాయి.మరింత సమాచారం కొరకు రైతు సోదరులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలి అన్నారు. కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య మరియు రైతులు ఉన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. దుమ్ముగూడెం మండలంలో అనారోగ్యంతో బాధపడి ప్రవేట్ హాస్పిటల్ లో వైద్య సేవలు పొందిన వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, చిన్న బండిరేవు గ్రామానికి చెందిన రాములుకి 56000 రూపాయలు, వెంకటేశ్వర్లకు 9 వేల రూపాయలు నిధులు మంజూరు కాగా, ఇందుకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా గంగోలు గ్రామానికి చెందిన జయమ్మకు 60 వేల రూపాయలు మంజూరు కావడంతో, అట్టి చెక్కును ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల జెడ్పిటిసి తెల్లం సీతమ్మ, మండల నాయకులు సుధాకర్, వెంకటేశ్వర్లు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పాఠశాలకు బాత్రూం నిర్మించిన ఉప్పల చారిటబుల్ ట్రస్టు



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ పాఠశాలలో బాత్రూం లేక పిల్లలు ఇబ్బంది పడుతుండడం చూసి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా బాత్రూం ఏర్పాటు చేయించి పాఠశాలకు అప్పగించడం జరిగింది. ఇందుకు సహకరించిన వెంకటేష్ అన్నగారికి అలాగే ఎంపీపీ గారికి మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ గారికి అంగన్వాడీ టీచర్ గిరిజ గారు మరియు విద్యార్థులు తల్లితండ్రులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

# లేబర్ కార్డు సైట్ ఓపెన్ కావడం లేదని ఇబ్బంది పడుతున్న దరఖాస్తుదారులు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 45 రోజుల నుండి సైట్ ఓపెన్ కావడం లేదని లేబర్ కార్డు దరఖాస్తుదారులు వాపోతున్నారు లేబర్ కార్డు రిజిస్ట్రేషన్ కోసం మీ సేవలో చుట్టూ తిరిగిన భవన నిర్మాణ కార్మికుల సైట్ ఓపెన్ కావడం లేదని మీసేవ నిర్వాహకులు చెబుతున్నారు. ఓదెల మండలం కొ మిర గ్రామానికి చెందిన వడ్రంగి పని చేసే మాటూరు శంకరాచారి లేబర్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకొని 30 రోజులు గడుస్తున్న కార్డు డౌన్లోడ్ చేసుకోవడానికి సైట్ ఓపెన్ కావడం లేదని మీసేవ నిర్వాహకులు చెబుతున్నారు.

# విద్యార్థుల బాధలు వినేది ఎవరు



/ఎస్ ఎఫ్ ఐ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు అన్నారు , శనివారం రోజున చౌటుప్పల్ మండలం కేంద్రంలో స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతోటి గాంధీ పార్క్ నుండి ర్యాలీగా వెళ్లి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని, మూడు సంవత్సరాలుగా 6300 కోట్లు స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు, స్కాలర్షిప్ విడుదల చేయకుంటే మండలంలోని ఎక్కడికక్కడ మంత్రులను,ఎమ్మెల్యేను, అధికారులను అడ్డుకుంటామని, అదేవిధంగా జిల్లా మంత్రి గారైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీ చౌటుప్పల్ అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ ధర్నాకు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధు కృష్ణ మద్దతు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్, పట్టణ అధ్యక్షులు దాసరి ప్రకాష్, మండల కమిటీ సభ్యులు రుద్రగోని మధు, రామ్ ,నందు, విక్రమ్, నందు, అఖిల, అక్షయ, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గ స్థాయి కమిటీ

జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి వెంకటేష్



ప్రజాగొంతుక:పరిగి శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గ స్థాయి కమిటీ మరియు టౌన్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.పరిగి డివిజన్ కమిటీ అధ్యక్షునిగా గడిసింగాపూర్ నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా కే శివశంకర్. ఉపాధ్యక్షుడిగా ఎన్ లక్ష్మణ్, అధికారి ప్రతినిధి , జాఫర్పల్లి యాదయ్య, కోశాధికారిగా సి అంజయ్య, ప్రధాన సలహాదారులు ఎం కృష్ణయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ సాయికుమార్, ఉపాధ్యక్షులు యాదయ్య దోమ, సలహాదారులు ఉప్పరి కృష్ణయ్య, టి వెంకటయ్య కులకచ్చర్ల, పరిగి పట్టణ అధ్యక్షులుగా బేగారి చందు, ఉపాధ్యక్షులుగా బేగారి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కంకంటి నందు,సలహాదారులుగా బేగారి పవన్ కుమార్,బి అనిల్ కుమార్. ఈ సందర్భంగా జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి వెంకటేష్ మాట్లాడుతూ ఈ కమిటీల ద్వారా మనలోని ఐక్యతను చూపుతూ ప్రతి ఒక్కరు ఎదగాలని, ఉన్నత స్థాయిలో ఉండడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించుకోవాలని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్, బి రాజు, కోశాధికారి రత్నం, అధికార ప్రతినిధి ఆర్ రాములు, సలహాదారులు ప్రేమ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎల్ శ్రీనివాస్, మాల మహానాడు సీనియర్ నాయకులు వెంకట్, కే అనంతరాములు, ధరూర్ మండల్ నాయకులు అంజయ్య, తాండూర్ టౌన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్లూ

# అమరవీరులను స్మరించుకుంటూ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





ప్రజా గొంతుక/ మహబూబాబాద్/ అక్టోబర్ /26

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ శనిగపురం క్రీడామైదానంలో పోలీస్ శాఖపరమైన క్రికెట్ టోర్నమెంట్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రారంభించారు.తొర్రూర్ సబ్ డివిజన్ పోలీస్ టీం, పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ టీం మధ్యలో జరిగిన మ్యాచ్ లో..మొదట బ్యాటింగ్ ఎంచుకున్న తొర్రూరు టీం 10 ఓవర్లకు 65 పరుగులు తీయగా ఏఆర్ టీం 68 పరుగులు తీసి విజయం సాధించింది. రేపు ఉదయం మిగతా టీమ్స్ మధ్యలో క్రికెట్ ఉంటుందని గెలిచిన వారు ఫైనల్స్ ఆడటం జరిగితుందని ఎస్పీ తెలిపారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాళలో భాగంగా వారిని స్మరించుకుంటూ పోలీస్ శాఖ పరంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.

# మీడియా రంగంలో ధర్మపీఠం అవార్డులకు ఆహ్వానం...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జాతీయ పత్రికా దినోత్సవం 16-11-24 రోజు సందర్భంగా ధర్మపీఠం విశ్వ మానవ వికాస కేంద్రం ఆధ్వర్యంలో డిజిటల్ పత్రిక ప్రింటి మీడియా సోషల్ మీడియా యుట్యూబ్ రంగా ల్లో విశేష కృషిచేస్తున్న విలేక రు-జర్నలిష్టు, ఎడిటర్ కు ఆయారంగాల్లో ఒకరికి అవార్డు జిల్లాలవారిగా ఒకరికి ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుంది మానవీయ కోణంలో ఆలో చింపజేసే సమాజ ప్రయోజ నాలే పరమావధిగా వార్త కథనాలు రాసి ప్రచురించి న,సోషల్ మీడియా యూ ట్యూబ్ లో ప్రసారం చేసిన వారి కృషికి రాష్ట్రస్థాయిలో "ధర్మపీఠం" అవార్డులను తెలంగాణలోని ముప్పై మూడుజిల్లాల నుంచి ఒక్కొక్కరికి ఉత్తమ ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుంద ని దర్మపీఠం విశ్వమానవ వికాస కేంద్రం సేవాతత్పరుడు కూచన మల్లయ్యమహర్షి ఒక ప్రకటనలో తెలిపారు.ఇక్కడ ఏలాంటి ఫీజు లేదు మీరు చేయాల్సిందల్లా జర్ణలిష్టు, ఎడిటర్ఐతే, పేరు,చిరునామా, చేస్తున్న పత్రిక లేక సోషల్ మీడియా యూట్యూబ్ సంస్థ పేరు, వార్తా కథనం సంస్థ ఎడిటర్ లేక మేనేజర్ తో దృవీకరణ పత్రం అలాగే ఎడిటర్ ఐతే ఆ సంస్థ యజమాని లేక మేనేజర్ పేరుతో దృవీకరణ పత్రం తేది నవంబర్ 3 రోజు సాయంత్రం 5 గంటల్లోపు పెద్దపల్లిజిల్లా,చిరునామా , ఈ 7095026350 వాట్స్ నంబర్ కు పంపించాలి. యుట్యూబ్ కథనాలు 5 నిమిషాలలోపు ఉండాలి గడువుదాటి పంపిన ఎంట్రీలు పరిశీంచబడవు.

# 208 సర్వే నంబర్ లో గల భూ సమస్యలు పరిష్కరిస్తాం





వికారాబాద్ జిల్లా ఆర్డిఓ వాసు చంద్ర

ప్రజాగొంతుక,చౌడాపూర్: మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో సర్వే నంబర్ 208 లో గల భూ సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తం అని వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ తాసిల్దార్ ప్రభువులు,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,ఉమ్మడి కులకచర్ల పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,మందిపల్ యువ నాయకులు మఠం రాజశేఖర్,మక్త వెంకటాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్,రైతులు,గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు చేయూత అందించిన మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 26:



మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని దొంతి గ్రామాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు ప్రోత్సహం నిమిత్తం ప్రముఖ సంఘసేవకులు మండల మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన స్వంత నిధులనుండి 10,000 వేల రూపాయలు విరాళం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ నేటి యువత చేడు మార్గంలో పోకుండా చదువుతో పాటు, క్రీడారంగంలో కూడా రాణించాలని తెల్పుతూ ఇంకా భవిష్యత్తులో వివిధ రంగంలో ప్రతిభ కనబరచాలని యువతకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట దొంతి గ్రామాలకు చెందిన క్రీడాకారులు తరుణ్ తేజ్, పాటు నాయకులూ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాసగౌడ్, లక్ష్మీ నరసయ్య ,చిగుల్లపల్లి శ్రీనివాస్ గుప్తా,కొత్త శ్రీను, మేస్త్రి వెంకటేష్ పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

ఐటీడీఏ పీవో బి. రాహుల్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు, గిరిజన విద్యార్థులకు ప్రాథమిక స్థాయి విద్యాభ్యాసం పటిష్టం చేయడానికి పునాది నుండే బాల బాలికలకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించడానికి అనేక చర్యలు చేపట్టి గిరిజన విద్యార్థులు చదువులో ముందుండే విధంగా కృషి చేస్తామని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలం పాత నారాయణరావుపేట గ్రామాన్ని సందర్శించిన ఆయన గ్రామంలోని నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు విద్యకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. గ్రామంలో గిరిజన బాలబాలికలు దాదాపు 30 మంది పిల్లలు చదువుకోవడానికి దగ్గర్లో పాఠశాల లేకపోవడంతో మా గ్రామానికి పాఠశాల కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఐటీడీఏ పీవో కి విన్నవించుకోగా, విద్య పట్ల వారికున్న శ్రద్ధను గ్రహించిన పిఓ వెంటనే నాలుగు లక్షల 50 వేల రూపాయల నిధులను మంజూరు చేసి ఆ గ్రామంలో ఒక పాఠశాల నిర్మించారు. ఆ పాఠశాలను పిఓ శనివారం ప్రారంభించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఇస్తూ తప్పనిసరిగా పిల్లలకు చిన్నప్పటినుండే కోయ బాష నేర్చుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని, భాషా సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గురించి తప్పనిసరిగా పిల్లలకు తెలియజేస్తూ ఉండాలని అన్నారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి పాఠశాలను ప్రారంభించి పిల్లల చేత అక్షరాభ్యాసానికి సంబంధించిన అంశాలు పిల్లలకు నేర్పించి ప్రతిరోజు ఇంట్లో తల్లిదండ్రులతో పాఠశాలలో మీ తోటి పిల్లలతో మీకు సంబంధించిన భాషలోనే మాట్లాడుకోవాలని, పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన పిల్లలకు సూచించారు. అనంతరం బొజ్జగుప్పలోని పాతకాలపు మట్టితో కట్టిన ఇంటిని పరిశీలించి ఇటువంటి ఇంటిని భద్రాచలం లోని ట్రైబల్ మ్యూజియంలో మట్టితో ఇంటి నిర్మాణం చేపట్టాలని మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి ఈ హరీష్, ఏ ఈ రవి, నారాయణరావుపేట పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, సర్వేశ్వర దొర మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






మన జీవితంలో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికిశిబిరాన్ని ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హాజరై పోలీస్ అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు.రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన వారి అందరిని సీపీ అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 200 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. సీపీ రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, మంథని సిఐ రాజు, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.